

మురాడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మెస్రం వంశీయులు



మాట్లాడుతున్న మాజీ ఎంపీ సోయం బాపురావు

ఆదివాసీ సమస్యల పరిష్కారానికి సీఎం కృషి : మాజీ ఎంపీ

ఆదిలాబాద్ రూరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ఆదివాసీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎంపీ సోయం బాపురావు అన్నారు. ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమని పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్ ప్రజా సేవ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదివాసీలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోం దని సీఎం హామీ ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల పట్ల సానుకూల ధోరణితో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు గోక గణేష్‌రెడ్డి, బొల్లారం బాబన్న, నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ, నాయకులు అల్చెట్టి నాగన్న, దాసరి ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా గోదాదేవి, రంగనాథ కల్యాణ మహోత్సవం

తలమడుగు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అదిలాబాద్ మహిళా భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాథస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు రంగనాథ స్వామి వారికి నోములో భాగంగా 108 గంగాళంలలో ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేణుగోపాల చారి మాట్లాడుతూ ఆదిలాబాద్ మహిళా భక్తుల ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాథ కల్యాణం అంగరంగ వైభవంగా జరిపించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, కాట్పల్లి శ్రీనివాస్‌రెడ్డి. కాటిపల్లి కేశవరెడ్డి తిరుపతిరెడ్డి, పద్మాకర్ రెడ్డి, జాలం వెంకటేష్, ఆసం రవి, రామ్ రెడ్డి, ఆదిలాబాద్ ఆర్య వైశ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బోథ్‌లో శోభాయాత్ర

బోథ్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): బోథ్ బస్టాండ్ నుంచి కుచ్చులాపూర్ బస్టాండ్ వద్దనున్న వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు ఉదయం 11గంటలకు శోభాయాత్ర ప్రారంభించినట్లు ఆలయ పూజారి పండరి పంతులు పేర్కొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు భజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలిరావాలని ఆయన కోరారు. ఆలయంలో 13న సోమవారం శ్రీగోదాదేవి వేంకటేశ్వర కల్యాణం జరపనున్నట్లు ఆయన తెలిపారు.

పల్లెల్లో మొదలైన జడ కొప్పులాట

తాంసి, జనవరి 11(ఆంధ్రజ్యోతి): చీకటి పడిందంటే చాలు పల్లెల్లో కోలాటాలు, జడకొప్పులాటతో గ్రామాలు మార్మోగుతున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతీయేడు ఈ ఆట ఆడడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో గిరిజన ప్రాంతాలతో పాటు పలు గ్రామాలలో ఈ జడ కొప్పులాటను ఆడుతూ కనువిందు చేస్తున్నారు. ప్రతీరోజు సాయంత్రం ఏడు గంటల నుంచి నడిరాత్రి వరకు ఈ ఆటఆడుతూ ఎంతో ఆహ్లాదాన్ని పంచుతున్నారు. ఆయా గ్రామాలలో వారికి తోచినట్లుగా ఏర్పాటు చేసుకొని పాటలు పాడుతూ మేళవాయిద్యాల మధ్య ఈ ఆట ఆడుతున్నారు. ఈ జడకొప్పులాటలో స్థానిక యువతీ, యువకులతో పాటు వృద్ధులు కూడా ఆడటం గమనార్హం.

- పుష్యమాసంలో నెలవంక దర్శనం
- నాగోబా జాతరపై ఎడ్లబండిపై ప్రచారం
- గంగాజలం కోసం కేస్లాపూర్ నుంచి హస్తినమడుగు వరకు పాదయాత్ర
- జన్నారంలోని గోదావరి వరకు 260 కి.మీ. మేర కాలినడక
- పవిత్ర జలాలతో 17న తిరుగు ప్రయాణం
- 28న అర్ధరాత్రి నాగోబా మహాపూజ.. జాతర ప్రారంభం



గంగాజలం కోసం కేస్లాపూర్ నుంచి పాదయాత్రగా తరలి వెళుతున్న మెస్రం వంశీయులు

దైవంపై నమ్మకం.. సుదూర పయనం!

ఇంద్రవెల్లి, జనవరి 11(ఆంధ్రజ్యోతి): నమ్మకం మనిషిని ఎంత దూరమైన తీసుకెళుతుంది. మనసు నిండా నమ్మకం ఉంటే లక్ష్యం సుదూరమైనా నడిపిస్తోంది. ఆదివాసీలకు పుష్య మాసం ఎంతో పవిత్రమైంది. ఈ నెలలో ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలను మరువకుండా, ఆచారాలను భావితరాలకు అందించడంలో ఆదివాసీ గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉంది. మెస్రం వంశీయులపై ప్రత్యేక కథనం...

ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతర అత్యంత వైభవంగా నిర్వహించే మెస్రం వంశీయులు ఆధ్వర్యంలో ఈ జాతర వేడుకకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. నాగోబా దేవతను అభిషేకించేందుకు గంగాజలం కోసం మెస్రం వంశీయులు నేటికీ వందల కిలోమీటర్లు కాలినడకనే సాగుతారు. కేస్లాపూర్ నుంచి బయల్దేరి మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలంలోని హస్తలమడుగు గోదావరి తీరానికి చేరుకుంటారు. ఆ తర్వాత అక్కడి నుంచి పవి త్ర గంగాజలాలతో తిరుగు పయనమవుతారు. అక్కడి నుంచి జాతర ప్రాంగణం చేరేవరకు రోజుల తరబడి కాలినడకనే సాగుతారు. అయితే ఈ గంగాజలం కోసం వీరంతా వందలాది కిలోమీటర్ల మేర ప్రయాణం చేస్తారు. తప్పకుండా ఒకరి వెనక ఒకరు.. ఒక క్రమశిక్షణ కదలుతారు. తమ ఆచారాన్ని మరువలేదు.. తమ సంస్కృతిని విడిచి పెట్టలేదు. తమ ఆరాధ్య దైవానికి మనసారా పూజలు చేసేందుకు వీరంతా ఎంతో నిష్టతో ఉంటారు. కేస్లాపూర్ నుంచి జన్నారం మండలంలోని గోదావరి హస్తినామడుగు తీరానికి కాలినడక వెళ్లి, తిరిగి నాగోబా ఆలయానికి అలాగే వస్తారు.

సంస్కృతీ, సంప్రదాయాలతోనే గుర్తింపు

: మెస్రం వెంకట్‌రావు పటేల్, నాగోబా ఆలయ పీఠాధిపతి



మెస్రం వంశీయులతో పాటు ఆదివాసీ గిరిజనులు పాటించే సంస్కృతీ సంప్రదాయాలతోనే మాకు గుర్తింపు ఉంది. నెలరోజులు చాలా పవిత్రతో ఉంటూ నాగోబా మహాపూజలకు ఏర్పాటు చేస్తున్నాం. ఎంత దూరమైనా కాలినడకతోనే వెళ్లి వస్తున్నాం. మా సంస్కృతిని కాపాడుకోవడం మాకు చాలా ముఖ్యం. నాగోబా జాతర వస్తుందంటే మాకు చాలా సంతోషంగా ఉంటుంది. మా భావితరాలు కూడా ఈ వేడుకను ఇలాగే నిర్వహించుకుంటారు.

వందలాది మంది పాదయాత్ర

వందలాది మంది మెస్రం వంశీయులు గంగాజలం సేకరణ కోసం పాదయాత్ర చేస్తారు. పుష్యమాసంలో కనిపించే నెలవంక దర్శనంతో మెస్రం వంశీయులు నాగోబాకు నిర్వహించే మహాపూజల ఏర్పాట్ల కోసం నిమగ్నమవుతారు. నాగోబా మహాపూజలతో పాటు గంగాజలం సేకరణపై ఎడ్లబండితో వారం రోజుల పాటు మెస్రం వంశీయులు ఉండే గ్రామాల్లో కటోడ మెస్రం కోసేరావు, ప్రర్ధాంజీ మెస్రం దాదారావ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని పురాతన నాగోబా మురాడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పవిత్రమైన గంగాజలం సేకరించడానికి పాదయాత్రగా హస్తినమడుగుకు బయల్దేరారు. శనివారం వడ్‌గామ్‌లో బస చేశారు. ఆదివారం ఉట్నూర్ మండలంలోని సాలేవాడ, 13న ధర్మగూడ, 14 కోత్తగూడ, 15న కడెం మండలంలోని ఉడుం పూర్, 16న మల్లాపూర్, 17న మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలంలోని గోదావరి హస్తినమడుగు వద్దకు చేరుకుంటారు. అక్కడ గంగాపూజలు నిర్వహించి గంగాజలం సేకరిస్తారు. తిరుగు పయనంలో 18న ఉట్నూర్, 19న నర్సాపూర్, 20న ఇంద్రవెల్లి



కేస్లాపూర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న మెస్రం వంశీయులు, మహిళలు

(తరువాయి 6వ పేజీలో...)

రాజకీయాల్లో హుందాతనం ఉండాలి

- కంది శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టుకో..
- బీసీలు ఎదుగుతుంటే ఓర్వలేకనే ఆరోపణలు
- కంది వ్యాఖ్యలపై ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ఫైర్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ముప్పై ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఎన్నడూ కూడా చిల్లర రాజకీయాలు, వ్యక్తిగతంగా దుషణలు చేయలేదని, రాజకీయాల్లో హుందాతనం ఉండాలని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి చేసిన ఆరోపణపై ఆయన శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తను రాజకీయాల్లో ఉన్నంత మాత్రం తన చుట్టూ పక్కాల వారికి ఆస్తులు వస్తే తన ప్రమేయం ఉందని చెప్పాడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఇరిగేషన్‌కు సంబంధించిన భూమిని కబ్జా చేసి షెడ్డును నిర్మించారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం మాట్లాడడం జరిగిందన్నారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించడంతో వారికి ధన్యవాదలు చెప్పాడం మంచి పనులు చేస్తున్నందుకు పొగడడం తన తప్పని ప్రశ్నించారు. దీన్ని సాకులాగా చూపి తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు దుష్ప్రచారం చేసే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పాలికారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేలుగా పదువులు సాగించిన రాంచంద్రారెడ్డి, వామన్ రెడ్డిలు భౌతికంగా లేకపోయిన ఇప్పటికీ వారంటే గౌరవం ఉందన్నారు. వారు ఎన్నడు కూడా చిల్లర రాజకీయాలు, వ్యక్తిగత దుషణాలు చేయలేదన్నారు. మరోసారి తనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. అంతేకాకుండా తాను అవినీతికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, విచారణ జరిపించాలని సూచించారు. లక్షల మంది భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మహాయాగాన్ని సైతం రాజకీయ చేయడం మంచిది కాదని ఆయన సూచించారు. కంది చేసిన మోసాల గురించి వివిధ ఛానళ్లు ప్రసారం చేశాయని, ప్రజా ప్రతినిధులు హుందాగా విలువలకు కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. అదేవిధంగా పత్రిక మిత్రులకు స్థలాలు ఇవ్వడం తప్పా? అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. చచ్చినా బతికినా బీజేపీ పార్టీలో ఉంటానని ప్రగల్భాలు పలికి ఏడాదిలోనే కంది శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, నాయకులు ఆదినాథ్, నగేష్, రత్నాకర్ రెడ్డి, రమేష్, వేణుగోపాల్, లాలా మున్న, ఆకుల ప్రవీణ్, సోమ రవి, జోగు రవి, రాజేష్, రఘుపతి, శ్రీనివాస్, సుభాష్, దయాకర్, రాష్ట్రపాల్, బోళేసర్ విజయ్, వేద వ్యాస్, మహేందర్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల శంకర్

పతంగులు ఎగురవేస్తున్నారా..!?

జర జాగ్రత్త : ట్రాన్స్‌కో

ఇచ్చోడ, జనవరి, 11(ఆంధ్రజ్యోతి): పతంగులు ఎగురవేస్తున్నారా..!? విద్యుత్తు లైన్లతో జాగ్రత్త అంటూ విద్యుత్తుశాఖ అధికారులు చిన్నారులను అప్రమత్తం చేసేలా శనివారం వాల్‌పోస్టర్లను సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. ఇచ్చోడ పరిధిలోని 33 కేవీ ఫీడర్ గాలిపటాలు తగలడం వల్ల మూడుసార్లు ట్రిప్ అవ్వడం జరిగిందని విద్యుత్తుశాఖ ఏఈ రాజు అన్నారు. ఈ విషయమై సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తుంటారు. విద్యుత్తులైన్లు లేని స్థలాలల్లో పతంగులు ఎగురవేయాలని ఆయన సూచించారు. విద్యుత్తులైన్లపై పతంగులు వచ్చి పడడంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయమే కాకుండా.. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అంతేకాకుండా పతంగులు ఎగురవేసే క్రమంలో సరైన జాగ్రత్తలు చేపట్టాలని ఆయన సూచించారు.

ప్రతి రైతూ కెపాసిటర్లను బిగించుకోవాలి


- విద్యుత్ శాఖ సీఈ చవాన్ జైవంత్ రావు

నేరడిగొండ జనవరి 11(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్క రైతు తమ వ్యవసాయ పంపుల వద్ద కెపాసిటర్లు తప్పకుండా బిగించుకోవాలి విద్యుత్ శాఖ సీఈ, అదిలాబాద్ ఇంచార్జ్ ఎస్ఈ చవాన్ జైవంత్ రావ్ అన్నారు, శనివారం మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నూతనంగా ఎర్పాటు చేస్తున్న విద్యుత్ పీటీఆర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో రైతులకు లో ఓల్టేజ్ విద్యుత్ సమస్య రాకుండా ఉండేందుకు పీటీఆర్‌లను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. వచ్చే ఆరు నెలల్లో మండలంలోని వాంకిడి సబ్ స్టేషన్ పనులను ప్రారంభిస్తామన్నారు. కుప్టీ ఫిడర్‌చాలా పోడవు ఉన్నందున రెండు ఏబీ స్విచ్‌లను సత్వరమే ఎర్పాటు చెయాలని ఎఈ నాగేంద్ర ప్రశాద్‌ను ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేసె సమయంలో విద్యుత్ లైన్ల సమీపంలో ఎగురవేయడం ద్వారా విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉంటాయని, ప్రజలు గమనించాలన్నారు. విద్యుత్ వినియెగదారులు బకాయిలను చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట అదిలాబాద్ డీఎంఆర్‌టీ డీఈ ప్రభాకర్, ఏఈ మదన్‌లాల్. ఆపరేషన్ ఏడీ లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.



సబ్‌స్టేషన్ వద్ద పనులను పరిశీలిస్తున్న సీఈ

రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం



భోరజ్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

- రాష్ట్ర మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. మండలంలోని భోరజ్ అంతర్ రాష్ట్ర రహదారిపై రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు 420 హామీలతో గద్దెనెక్కిందని విమర్శించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని అన్ని బ్యాంకుల్లో రైతులకు రూ.2లక్షల రణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. గ్రామానికి పది మంది రైతులకు రుణమాఫీ చేసి మాఫీ చేశామని చెప్పడం బూటకమని విమర్శించారు. రైతు భరోసా ఎకరాకు రూ.7500 ఏమైందని?, రైతు బీమా అమలు లేదన్నారు. కల్యాణలక్ష్మి రూ.లక్షతో పాటు తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని?, అలాగే కౌలు రైతుకు రూ.12 వేలు చెల్లింపు ఏమైందని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం సబ్సిడీ గ్యాస్, కాలేజీ విద్యార్థులకు స్కూటీలు, పింఛన్ రూ.4 వేలకు పెంపు, రూ.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో ప్రజలను, రైతులను, మహిళలను రైతు కూలీలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. సీఎం రేవంత్ చిత్రపటం దహనం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ రాస్తారోకోను ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్.లింగారెడ్డి, యాసం నర్సింగ్‌రావ్, పి.గణేష్, యాదవ్, ఎం.ఊశన్న, భోజన్న, రైతులు పాల్గొన్నారు.

దైవంపై నమ్మకం.. సుదూర పయనం!

(5వ పేజీ తరువాయి...)

మండలంలోని దోడందా, 21, 22, 23 వరకు విరామం 24, ఇంద్రవెల్లిలోని ఇంద్రాయి ఆలయానికి చేరుకుని పూజలు చేస్తారు. అదేరోజు సాయంత్రం కేస్లాపూర్‌లో ఉన్న వడమర (మర్రిచెట్టు) వద్దకు చేరుకుంటారు. మర్రి చెట్టు వద్ద మూడు రోజుల పాటు బస చేశాక ఈనెల 28న ఆలయ సమపంలోని గోవ్వాడ్‌కు చేరుకుంటారు, అదేరోజు రాత్రి నాగోబా ఆలయంలో మహా పూజలు చేసి జాతర ప్రారంభం కానుంది. 158 మంది మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి జన్నారం మండలంలోని గోదావరి హస్తినమడుగు వరకు 260 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయడం గమనార్హం.



ర్యాలీ నిర్వహిస్తున్న అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి

జనతా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ఆదిలాబాద్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : జనతా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు వస్తున్న ఆటో డ్రైవర్లకు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల మైదానం నుంచి పెద్దసంఖ్యలో ఆటోలతో ప్రజాసేవాభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఖాకీ చొక్కా ధరించి కంది శ్రీనివాస రెడ్డి డైట్ గ్రౌండ్ నుంచి కలెక్టర్ చౌక్ వరకు ఆటో నడిపారు. అనంతరం శ్రేణులు ఆటో యూనియన్ నాయకులతో కలిసి తన క్యాంపు కార్యాలయం వరకు పాదయాత్రగా వచ్చారు. ఆ తర్వాత క్యాంపు కార్యాలయంలో వారందరికీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇంత పెద్ద ఎత్తున ఆటో యూనియన్ నాయకులు డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. అందరి చేరికతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నుస్రత్ ఖాన్, జహీర్ రంజాని, బండారి సతీష్, ఆవుల వెంకన్న, కిజార్ పాషా, శంకరయ్య, లోక ప్రవీణ్ రెడ్డి, షౌకాత్, ఆశన్న, బూర్ల శంకరయ్య, అల్చెట్టి నాగన్న, దాసరి ఆశన్న, శ్రీనివాస్, బండి సుదర్శన్, దీపక్ రావు, గంగన్న, ప్రకాష్, లింగన్న, ఎల్మ రామ్ రెడ్డి, మానే శంకర్, ఎంఏ ఖయ్యుం, అఫ్రోజ్ అహ్మద్, ఖలీల్, నదీమ్, తలా చౌష్, అంజా, మహమూద్, అహ్మద్, విఠల్ రెడ్డి, అశోక్, యూనియన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం విరాళం



చెక్కును అందిస్తున్న ఆదిలాబాద్ నేమ్స్ వరల్డ్‌స్కూల్ యాజమాన్యం

బోథ్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధన్నూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఆదిలాబాద్ పట్టణంలోని రేజోనియన్స్ వరల్డ్ స్కూల్ యాజమాన్యం వారు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల శంకర్‌కు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రెజోనెన్స్ వరల్డ్ స్కూల్ కరస్పాండెంట్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ తాము ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో చదివే విద్యార్థుల నుంచి సేకరించిన డబ్బును పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్నామన్నారు. దన్నూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పేద పిల్లల కోసం ఇచ్చిన డబ్బును విద్యార్థుల కోసం ఉపయోగిస్తామన్నారు.

పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ చేసింది శూన్యం

● ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు అర్థరహితం ● ఆదివాసీల పక్షాన సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు ● ఎమ్మె ల్యే వెడ్మబొజ్జు పటేల్

ఉట్నూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : గత 10 ఏళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీల అభివృద్ధికి ఏంచేశారో చెప్పాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రశ్నించారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విహారయాత్రకు వచ్చినట్లు ఇలా వచ్చి అలా వెళ్లడం ఏంటని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదివాసీలను పూర్తిగా విస్మరించిందన్నారు.

ప్రభుత్వానికి ధన్యవాదాలు..

సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదివాసీ సంఘాలతో సమావేశమై వారి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు 100 శాతం ఓవర్సీస్ స్కాలర్‌షిప్, ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ రైతులకు బోర్స్, పంప్‌సెట్లు, గోండి భాషలో బోధన, ఆదివాసీ వీరుడు కుమ్రంభీం జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడానికి నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆదివాసీ ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమ కారులపై ఉన్న కేసులను ఎత్తివేస్తామని ప్రభుత్వం తెలిపిందని, ఆదివాసీల పక్షాన ప్రజా ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు ధన్య వాదాలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖయ్యుం, సామ ప్రభాకర్ రెడ్డి, చంద్రయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ జయవంతరావు, దాసండ్ల ప్రభాకర్, మరసుకోల తిరుపతి, కొడప రాధాబాయి, కళావతి, మెస్రం భాగ్య లక్ష్మి, లాజర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఎంపీతో కలిసి శంకుస్థాపనలు

ఉట్నూర్ : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఉట్నూర్ మండలంలోని సాలేగూడ గ్రామంలో రూ.275 లక్షల వ్యయంతో నిర్మించనున్న టీడబ్ల్యూపీఎస్ హాస్టల్ భవన నిర్మాణ పనులకు ఎంపీ గోడం నగేష్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఫారెస్ట్ క్లియరెన్స్ ఇప్పించేలా కృషి చేయాలని ఎంపీ గోడం నగేష్‌ను ఎమ్మెల్యే కోరారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభు త్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. అటవీ అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్య లు పరిష్కారం అయ్యేలా పరిష్కరిస్తామన్నారు.

నార్నూర్ : మండలంలోని కొత్తపల్లి (హెచ్) గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవమైన దీక్ష భూమి వద్ద ఘనంగా గురుకృప ఉత్సవ వేడుకలు నిర్వహించారు. సేవాలాల్, జగదంబ దేవి, రామారావు మహారాజ్‌కు ప్రత్యేకపూజలు చేసిన బంజారా గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ ఈ వేడుకలకు ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యుడు గొడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.గజానంద్ నాయక్ ప్రత్యేక పూజలు చేసి దీక్ష గురు ఆశీర్వాదం తీసుకున్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు : డీటీఓ



భోరజ్‌లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న డీటీఓ

జైనథ్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ అధికారి శివపల్లి శ్రీనివాస్ అన్నారు. 2025 జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని భోరజ్ ప్రభుత్వ ఉమ్మడి చెక్‌పోస్టు తనిఖీ కార్యాలయ ఆవరణలో వివిధ వాహనదారులకు అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంవీఐలు విద్యాధర్ రెడ్డి, మార్గం రవీందర్, ఏఎంవీఐలు ప్రీతం రెడ్డి, లంక హనుమంతు, వాహనదారులు, భోరజ్ చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఒడ్డె ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలి



ఒడ్డెఓబన్నకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఉట్నూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమర యోధుడు ఒడ్డెఒబన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి వేడుకల్లో ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ఒడ్డె ఒబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం ఒడ్డె ఒబన్న చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తి నిస్తోందన్నారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటున్నామని తెలిపారు. నేటి యువత ఒడ్డె ఒబన్నను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని అన్నారు. వడ్డెర సంఘం భవన నిర్మాణానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన బోధన అభినందనీయం



కాన్వెంట్ స్కూల్ డైమాండ్ జూబ్లీ వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే

● ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో కాన్వెంట్ స్కూల్ సేవలు అభినందనీయమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక కాన్వెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన డిమాండ్ జూబ్లీ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 61 సంవత్సరాలుగా కాన్వెంట్ స్కూల్‌లో నాణ్యమైన విద్యను బోధిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. కాన్వెంట్ స్కూల్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు,పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



పొచ్చేరలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బోథ్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పోచ్చేరా గ్రామంలో పదవికి ఆరోగ్యంగానే శనివారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరిశీలించారు. అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ హాల్, మహనీయుల విగ్రహాలను పరిశీలించారు. కల్వర్టు నిర్మాణపు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఆరోగ్య కేంద్రంలో వసతుల కల్పన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు ఆడండి

క్రీడా పోటీలు స్నేహపూర్వక వాతావరణంలో జరగాలని ఓడిన గెలిచిన స్నేహాన్ని మర్చిపోవద్దని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ధర్మవరం గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ రాథోడ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బాపురెడ్డి, జగన్ రెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి



మహిమూద్‌ఖాన్ (ఫైల్)

ఇచ్చోడ, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహిమూద్‌ఖాన్(54) శుక్రవారం అర్థరాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆయన గత రెండ్రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లడం జరిగింది. అక్కడే గుండెపోటు రావడంతో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్థరాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఇచ్చోడలోని ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. పార్టీలో ఆయన క్రియాశీలక నాయకుడిగా, ప్రస్తుతం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన హఠాత్తుగా మృతిచెందడంతో విషయం తెలుసుకున్న బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, హైదరాబాద్ ఎమ్మెల్సీ అమీర్‌అలీఖాన్, కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇంఛార్జి గజేందర్, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

గౌడ కులస్థులకు అండగా కాంగ్రెస్

● టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు

నిర్మల్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గౌడ కులస్తులకు కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని, త్వరలో అర్హులైన వారిని గుర్తించి రెండో విడత పది వేల సేఫ్టీ మోకులను విడుదల చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేస్తామన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, రాగుల సిద్ధి రాములు, బాలసాని సురేష్‌గౌడ్, ముత్యం నరసింహులుగౌడ్, వేంపల్లి సంతోష్‌గౌడ్, అంబాల వేణుగౌడ్, బొజ్జ చిన్నాగౌడ్, సూదుల భూమేష్‌గౌడ్, బండకింది రామగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా అల్లూరి కృష్ణవేణి



నిర్మల్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా అల్లూరి కృష్ణవేణి నియమితులయ్యారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చెస్తానని తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



మరణించిన వ్యక్తి కుటుంబాన్ని ఓదారుస్తున్న దృశ్యం

సోన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన పైల్వాన్ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, అలాగే మాదాపూర్‌లో పూంద్రు నర్సారెడ్డి(రుక్మారెడ్డి) కుటుంబ సభ్యులను నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణిలు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, తదితరులు ఉన్నారు.

నిర్మల్ కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



ఓబన్న జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : వడ్డే ఓబన్న జయంతిని శనివారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలను వేసి అంజలి ఘటిం చారు. వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ... పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీత భత్యాల విష యంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మార టంలో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాటగాథల్ని తెలిపిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణరెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధి కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రద్దీగా మారిన ప్రయాణ ప్రాంగణాలు



బస్సు వద్ద ప్రయాణీకులు

భైంసా, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి నేపథ్యంలో స్వగ్రామాలకు తరలుతున్న వారితో ప్రయాణ ప్రాంగణాలు రద్దీగా మారిపోయాయి. శనివారం జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ ప్రయాణ ప్రాంగణాలు ప్రయాణీకులతో కిక్కిరిసిపోయి కనిపించాయి. ప్రధానంగా పల్లెటూరి రూట్లలోని బస్సులన్నీ ప్రయాణికులతో కిటకిటలాడిపోతున్నాయి. వివిధ ప్రాంతాలలో చదువుకునేందుకు వెళ్లిన విద్యార్థులు, ఉద్యోగ,ఉపాధి నిమిత్తం వెళ్లిన వారందరూ సంక్రాంతి పర్వదిన వేడుకలను స్వగ్రామాలలో నిర్వహించుకునేందుకు గాను భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. నిజామాబాద్, హైదరాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగస్తుల కుటుంబాలు తరలివస్తున్న నేపథ్యంలో ఆయా రూట్ల మీదుగా జిల్లాకు వచ్చే ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు, వాహనాల్లో రద్దీ నెలకొంది.

పోలీసు క్రీడలలో ప్రతిభ కనబరిచిన బోథ్ యువకుడు

బోథ్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల పోలీస్ హెడ్ క్వార్టర్లలో నిర్వహించిన పోలీసు క్రీడల్లో బోథ్‌కు చెందిన హోంగార్డు భూస లక్ష్మణ్ షటిల్ ఆటలో ప్రతిభ కనబరిచాడు. జిల్లా స్థాయి షటిల్ ఆటలో సింగల్ డబుల్ గ్రౌండ్లలో ప్రతిభ కనబరిచి రెండవ బహుమతి కైవసం చేసుకున్నాడు. దీంతో పోలీసు ఉన్నత అధికారులు జిల్లా ఎస్పీ గౌడ్, కలెక్టర్ రాజర్షిషా మీదుగా బహుమతులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి. సురేందర్ రావు, ఎస్పీ కాజల్, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, జీవన్ రెడ్డిలు సిఐఎస్‌ఐలు పాల్గొన్నారు.

లైబ్రరీ మూసివేత.. అభ్యర్థుల నిరసన

ఆదిలాబాద్ రూరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ సెంట్రల్ లైబ్రరీ ఎదుట అభ్యర్థులు శనివారం నిరసన తెలిపారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా లైబ్రరీని మూసి వేయడాన్ని వారు ఖండించారు. పోటీ పరీక్షల నేపథ్యంలో లైబ్రరీని అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సూచించినప్పటికీ అధికారులు దాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల గ్రామాల నుంచి లైబ్రరీకి చదవడానికి వస్తున్నామని అన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.



నిరసన తెలుపుతున్న అభ్యర్థులు

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ముథోల్ ఎమ్మెల్యే

నర్సాపూర్(జి), జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం కట్కం దత్తాత్రేయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయిఒ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గం ఇన్‌చార్జి రాంకిషన్ రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, ఎస్సై సాయికిరణ్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడుగా ఏశాల దత్తాత్రి

కుభీర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఏశాల దత్తాత్రి ఎన్నికయ్యారు. ఇటీవల ఎన్నిక నిర్వహించగా దత్తాత్రి అధ్యక్షునిగా ఎంపికయినట్లు ఎన్నికల అధికారి లక్ష్మీనారాయణ ప్రకటలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవికి ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి పాటు పడతానన్నారు. పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. వివేకానంద డిగ్రీ కళాశాల ఆధ్యాపకులు శనివారం ఆయనను సన్మానించారు.

ఎల్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

లోకేశ్వరం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండల కేంద్రంలో శనివారం దుబ్బా గ్రౌండ్‌లో ఎల్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేతడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వారి తండ్రి కీ.శే కేతడి శేఖర్‌రెడ్డి స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో 8 జట్లు పాల్గొనడం గొప్ప విశేషమన్నారు.

తగ్గిన కంది పంట దిగుబడి



కంది పంట (ఫైల్)

తాంసి, జనవరి 11(ఆంధ్రజ్యోతి): కంది రైతులను ఆ పంట సైతం ఆదు కోలేకపోయింది. కంది పంటపైనే రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాని దిగుబడి విషయానికి వచ్చేసరికి పూర్తిగా తగ్గి పోయింది. కనీసం ఎకరానికి నాలుగు క్వింటాళ్ళ దిగుబడి కూడా మెండుపై వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇక దిగుబడి ఇలా ఉంటే మార్కెట్‌లో గిట్టుబాటు ధర సైతం రావడం లేదని అంటున్నారు. క్వింటాల్‌కు కనీసం 8 వేలు కూడా పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కంది రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూముల గుర్తింపుపై

అధికారుల కసరత్తు



బోథ్‌లోని ఆర్‌అండ్‌బీ స్థలంలో కొలతలు తీస్తున్న అధికారులు

బోథ్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పంట సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి అసలైన రైతులు ఎవరు, వారికున్న భూముల్లో సాగు చేస్తున్నారా లేదా ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నాయి? రైతులు ప్లాట్లుగా మార్చి భూములను విక్రయించినా అవి ఇప్పటికీ ఎవరి పేరుతో ఉన్నాయి అనే విషయాన్ని పరిశీలించేందుకుగాను అధికారులు సర్వే చేపట్టారు. అందులో భాగంగానే మండలంలో ఇటీవల రెవెన్యూ అధికారులు సర్వేలు ప్రారంభించారు.

● చెట్లు, గుట్టలు ఉన్న భూములపై ఆరా

మండలంలో కొంతమంది రైతుల పేరుతో భూములు ఉన్నాయి. అయితే అవి సాగుకు ఏ మాత్రం ఉపయోగం లేకపోగా రైతుబంధు డబ్బులు మాత్రం రైతులకు అకౌంట్లు పడుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి ఆర్థిక భారం కావడంతో ముందస్తుగా పూర్తి సర్వేను చేపట్టినట్లు సమాచారం. మండలంలో అనేక మంది రైతులు తమ భూములను నాలా టెక్స్ చెల్లించకుండానే ప్లాట్లుగా మార్చారు. వ్యవసాయ భూమిని వ్యాపార భూములుగా మార్చుకున్న రైతుబంధు సహాయం మాత్రం రైతుల అకౌంట్లో పడుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. అయితే ఎక్కడెక్కడ రైతులతో భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించారు అన్న విషయాన్ని అధికారులు ఆరాతీస్తున్నారు. అందుకుగాను గ్రామపంచాయతీలో ఉన్న రికార్డులను సైతం అధికారులు పరిశీ లిస్తున్నట్లు సమాచారం.సాగుకు ఏమాత్రం ఉపయోగపడని భూములకు రైతు బంధు పథకం కింద డబ్బులు వస్తుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. దీంతో ప్రభుత్వం సాగుకు యోగ్యం కాని భూముల విషయంలో గ్రామాల వారీగా రికార్డులను పరిశీలిస్తున్నారు. అనేక గ్రామాలలో వాగులు, వంకలు గుట్టలు ఉన్న భూములకు రైతుబంధు డబ్బులు వస్తున్నాయి. దీంతో ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నారు. కొంతమంది రైతుల పేరున భూమి ఉన్నట్లు పట్టాదార్ పాస్ బుక్కులు ఉన్న వారి పేరును మాత్రం భూములు లేవని తెలుస్తుంది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా పట్టా పాస్ బుక్‌లు ఉండి భూమిలేని రైతులకు సైతం పంట రుణాలు రైతు బంధు డబ్బులు వస్తున్నాయని ఆరోపణలు రావడంతో ఈ విషయం సైతం అధికారులు ఆరా తీస్తున్నారు.

గాడి తప్పిన గ్రామ పోలీస్ వ్యవస్థ!

● పల్లెలపై పట్టుకోల్పోతున్న పోలీస్ అధికారులు ● పనిభారంతో గ్రామ పర్యటనలకు దూరం ● రెండు, మూడు గ్రామాలకు ఓకే ఒక్కడు ● క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడంలో విఫలం ● గ్రామాల్లో పెరుగుతున్న యువకుల జులాయితనం

నేరడిగొండ జనవరి 11(ఆంధ్రజ్యోతి): పోలీసులు ప్రజలకు చేరువ కావాలన్నా ఉద్దేశంతో ప్రారంభించిన గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థ గాడి తప్పుతోంది. పోలీసులకు పెరిగిన బాధ్యతలు కావొచ్చు.. పట్టణాల్లో రాస్తారోకోలు, ధర్నాలు, ఇతర కేసుల్లో బిజీ వల్లనో కానీ వారు పల్లెల వైపు కన్నెత్తి చూడటంలేదనే విషయం అర్థమవుతోంది. పల్లెలపై పోలీసులు పట్టు కోల్పోవడంతో యువత జులాయిగా తిరుగుతూ నేరాల బాట పడుతున్నారంటున్నారు. గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థను జిల్లాలో 2017లో పోలీస్‌శాఖ ప్రారంభించింది. అయితే ఇది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ఇందుకు అనేక కారణాలు లేకపోలేదు. ఉన్న పది మంది సిబ్బందిలో ఒకరు కోర్టు డ్యూటీ, మరో ఇద్దరు రిసెప్షన్, వాచ్, మరో వ్యక్తి ఆస్పత్రి డ్యూటీ మిగిలిన సిబ్బంది ఆ రోజు మండలాల్లో పర్యటించే ప్రజాప్రతినిధుల వెంట వెళ్లడానికి సరిపోతుంది. ఇక గ్రామాల్లో పర్యటించడానికి సమయం ఎక్కడుంది. పల్లెల్లో శాంతిభద్రతలు అదుపు చేయడానికి సిబ్బంది ఎక్కడున్నారు. దీంతో గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థ పూర్తిగా ఆటకెక్కిందని చెప్పకోవచ్చు. దీనికి తోడు వరుసగా కార్యక్రమాల నేపథ్యంలో విలేజ్ పోలీస్ కార్యక్రమం పూర్తిగా నిలిచిపోయింది.

నేరాల నియంత్రణే లక్ష్యంగా

జిల్లాతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నేరాల తీవ్రత ఎక్కువగానే ఉంటుంది. ఎక్కువగా చిన్నపాటి వివాదాలు, సంఘటనలు ఉంటాయి. ప్రజలతో సత్సంబంధాల్ని కొనసాగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు, ఆయా ఘటనలు జరిగినపుడు నిందితులను పట్టుకోవడానికి దోహదపడే విధంగా పల్లెల్లో సమాచార వ్యవస్థను పక్కాగా ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులు భావించి మండల కేంద్రాల్లోని ఠాణాల్లో పనిచేసే సిబ్బందికి ఒక్కో గ్రామ పంచాయతీకి బాధ్యులుగా నియమించే విధంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. ఒక్కో పంచాయతీకి కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు బాధ్యతల్ని కట్టబెట్టారు. వీరు తమకు అప్పగించిన గ్రామాన్ని రెండు రోజులకోసారి సందర్శించాల్సి ఉంటుంది. అలాగే, స్థానిక పంచాయతీలో ప్రత్యేకంగా ఒక కూర్చి సైతం ఏర్పాటు చేసుకుని గ్రామానికి వెళ్ళినపుడు స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పెద్దలు గ్రామస్థులతో మాట్లాడాల్సి ఉంటుంది. పల్లెలో ఏంజరుగుతుందో వివరాలను ఎప్పటికపుడు తెలుసుకోవాలి. అలాగే. గ్రామాలో 51 కాలాలతో కుడిన ప్రొఫార్మ రూపొందించగా... ఆమేరకు పూర్తి సమాచారాన్ని వారు సేకరించాల్సి ఉంటుంది.

సమగ్ర సమాచార సేకరణకు పోలీస్ డైరీ

గ్రామ పోలీస్ అధికారి తమ పంచాయతీ పరిధికి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించాలి. ఇందుకు గాను 51 కాలంతో కూడిన ప్రొఫార్మ రూపొందించారు. పంచాయతీ పరిధిలోని గ్రామాలు, జనాభా, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర రంగాల నిపుణులు, రేషన్ డీలర్లు, పాత నేరస్తులు ఎవరైనా ఉన్నారా? ప్రస్తుతం వారేం చేస్తున్నారు? గ్రామంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఏటీఎంల సమాచారం, కల్లు దుకాణాలు ఎన్నున్నాయి? ఉన్న వాటికి లైసెన్స్‌లు ఉన్నాయా? మద్యం దుకాణాలు ఉన్నాయా? అనే అంశాలపై వివరాలు సేకరిస్తారు. అంతేకాకుండా వివరాలు విభజించి వాటన్నింటిని డైరీలో నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు అందించాల్సి ఉంటుంది. పర్యవేక్షణ చేయకపోవడంతో లక్ష్యం నీరుగారిందంటున్నారు.



ఫిర్యాదు పెట్టె ఫలితమివ్వలే...

గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు నేరుగా సమాచారం ఇవ్వడానికి భయపడే వారు గ్రామాల్లో ఫిర్యాదుల పెట్టె ద్వారా ఫిర్యాదు చేసుకునేందుకు వీలు కల్పించారు. అయితే దానికి పోలీసులు ఆశించిన విధంగా ఫలితం రాలేదు. ఒక్క ఫిర్యాదు కూడా డబ్బాలో పడలేదు. దీంతో మూడు నెలల పాటు వేచి చూసిన పోలీసులు ఫిర్యాదుల పెట్టే గురించి మర్చిపోయారు. గ్రామాల్లో జులాయిగా తిరుగుతూ నేరాలకు పాల్పడే వారి గురించి, పేకాట రాయుళ్ల గురించి, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారి గురించి రాసి డబ్బాలో వేస్తే రాసిన వారి పేరు తెలియకుండానే సమస్యను పరిష్కరించాలని ఆశించిన పోలీసు శాఖకు నిరాశే మిగిలింది.

గ్రామాల్లోనూ పెట్రోలింగ్ నిర్వహించాలి

: సాబ్లే సంతోస్‌సింగ్, బీజేపీ మండల అధ్యక్షుడు



ప్రతీ రోజు రాత్రి వేళల్లో గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలి. యువత మద్యం తాగి రాత్రి వేళల్లో రోడ్లపై తిరిగేందుకు భయపడతారు. ఎలాంటి అల్లరి పనులు చేయకుండా ఉంటారు. దొంగతనాలు తగ్గుతాయి.

అందరి సహకారంతో మార్పు

: జాదవ్ రమేష్ ఇస్‌పూర్ మాజీ సర్పంచ్



అందరి సహకారం ఉంటేనే గ్రామాల్లో మార్పు వస్తుంది. గ్రామాల్లో పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహించాలి ప్రదానంగా యవత చెడు అలవాట్ల వైపు వెళ్ళకుండా చూడాలి. గ్రామాల్లో పోలీసుల పర్యవేక్షణ లేక కొంత మంది యువకులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా ఎందుకిలా చేస్తున్నావని అంటే వారితో ఘర్షణకు దిగుతున్నారు. పోలీసు అధికారులు వస్తే వారిలో భయం ఉంటుంది.



ఆదిలాబాద్‌లో దుకాణం తనిఖీ చేస్తున్న పోలీసులు

చైనా మాంజపై ఆకస్మిక తనిఖీలు

● చైనా మాంజ వినియోగం, అమ్మడం నిషేధం

● పట్టణంలో రూ.50 వేల విలువ చేసే మాంజ స్వాధీనం

● ఒకరిపై కేసు నమోదు : ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజ వినియోగం చట్టరీత్యా నేరమని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ఆదిలాబాద్ పట్టణంలో చైనా మాంజాను విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది సహకారంతో పలు దుకాణాల్లో తనిఖీ చేయగా అశోక్ రోడ్‌లో లక్ష్మీ సీజనల్ షాప్‌లో ఓనర్ శ్రీనివాస్ వద్ద రూ.50వేల విలువల చేసే నిషేధిత చైనా మాంజా లభ్యమనైట్లు అతనిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేస్తున్నట్లు వివరించారు. దుకాణాల యజమానులకు వర్తక వ్యాపారులకు నిషేధిత చైనా మాంజాను విక్రయించినట్లయితే వారిపై నూతన చట్టం ప్రకారం కేసులు నమోదు చయబడతాయని హెచ్చరించారు. ప్రజా జీవన విధానానికి, పశువులకు ఆపదను కలిగించే చైనా మాంజా వినియోగం ప్రమాదకరమని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ సునీల్, రెండవ పట్టణ సీఐ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే క్యాంపు వద్ద ప్రహరీ నిర్మాణ పనులను అడ్డుకున్న నాయకులు

బోథ్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అనుకొని ప్రహరీ గోడ నిర్మాణానికి పునాదులను తవ్వడం జరిగింది. అయితే విషయం తెలుసుకున్న బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సహకార సంఘం డైరెక్టర్ రాజు యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అయితే స్థలం ఇరిగేషన్ శాఖకు చెందినది కావడం చేత ఆ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి పిలిపించారు. ఇరిగేషన్ అధికారులు డీఈ భీమ్రావు, ఈఈ.ప్రకాష్‌లు ప్రహరీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయం తమ దృష్టికి రాలేదని, పనులు నిలిపివేయాలని కూలీలకు సూచించారు. అంతేగాక ఎలాంటి సమాచారం లేకుండా నీటిపారుదల శాఖకు సంబంధించిన స్థలంలో ప్రహరీ నిర్మించడం సరైనది కాదని, పనులను నిలిపివేస్తున్నామని కాంగ్రెస్ నాయకులకు వివరించారు. దీంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

తలమడుగు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమ్డమ్ గ్రామ సమీపంలో శనివారం తలమడుగు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మురంగ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. గూడ్స్ వాహనదారులు తప్పనిసరిగా వాహనపత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్లు ఉపయోగించవద్దని సూచించారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

● ప్రయాణికులకు చేరువయ్యేలా పోటీలు : డీఎం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు మరింత చేరువయ్యేలా ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని ఆర్టీసీ ఆదిలాబాద్ డీఎం కల్పన అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం బస్టాండ్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రయాణికులతో పాటు మహిళ ఉద్యోగులు, వారి పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగు ముగ్గుల వేసి ఆకట్టుకున్నారు. అనంతరం మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డీఎం కల్పన మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేయడంతో పాటు వారికి మరింత దగ్గర అయ్యేల వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే ఆర్టీసీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు, ఉద్యోగులు, వారి పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.



ఆదిలాబాద్‌లో మహిళలు వేసిన ముగ్గులు



బహుమతులను అందజేస్తున్న ఆర్టీసీ డీఎం కల్పన

● సంక్రాంతి ముగ్గులు వేసిన బాలికలు

ఉట్నూర్: ఉట్నూర్, ఇంద్రవెల్లిలోని సన్‌షైన్ స్కూళ్లలో సంక్రాంతి ముగ్గుల పోటీలలో బాలికలు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో 50 మంది బాలికలు పాల్గొని రంగుల హరి విల్లులను వేశారు. ఈ సందర్భంగా ఎంపికైన ముగ్గులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కరస్పాండెంట్‌లు షబ్బీర్ అలీ, డాక్టర్ రాజగోపాల్‌లు అందించారు.



● ఉట్నూర్ పట్టణంలో సన్‌షైన్ స్కూల్‌లో ముగ్గులు వేస్తున్న బాలికలు



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు మెస్రం దుర్గు

ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవ ప్రశంసనీయం

● జిల్లా రాయి సెంటర్ అధ్యక్షుడు

ఉట్నూర్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ గిరిజనుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపిన చొరవ ప్రశంసనీయమని జిల్లా రాయి సెంటర్ అధ్యక్షులు మెస్రం దుర్గు పటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండలకేంద్రంలోని ప్రస్తుతం భవన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని రాయి సెంటర్ల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. అదేవిధంగా ఉద్యమ సమయంలో ఆదివాసులపై పెట్టిన కేసులు ఎత్తివేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉట్నూర్‌లో ఏర్పాటు చేసిన బీఎడ్ కళాశాలకు, డైట్ కళాశాలకు సిబ్బంది మంజూరు చేయడంతో పాటు నియమకాలు చేపడతామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు ఇబ్బందులు లేకుండా చూస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి సీతక్కతోపాటు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేసిన కృషి అభినందనీయం అన్నారు. సమావేశంలో మరుసుకోల తిరుపతి, ఆనంద్ రావు, సలాం దేవురావు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాదులో కొనసాగుతున్న చలి ప్రభావం

● అర్లీ(టి)లో 11.0 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత

ఆదిలాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాపై ఇంకా చలి ప్రభావం కొనసాగుతోంది. శనివారం జిల్లాలో గరిష్ఠ సగటు ఉష్ణోగ్రతలు 28.2 కాగా.. కనిష్ఠంగా 12.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే అత్యల్పంగా భీంపూర్ మండలం అర్లీ(టి)లో 11.0 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత, బేలాలో 11.8, బోథ్‌లో 11.9, మావలలో 12.5, తలమడుగులో 12.6 కనిష్ఠ ఉష్ణోగ్రత లు నమోదయ్యాయి. అయితే గడిచిన రెండు రోజులతో పోల్చుకుంటే చలి ప్రభావం కొంత తగ్గుముఖం పట్టిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సంక్రాంతి పండుగ వరకు చలి ప్రభావం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

భైంసాలో భక్తిశ్రద్ధలతో కూడారై మహోత్సవం

భైంసా, జనవరి 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పద్మావతి కాలనీ పరిధిలో గల లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం కూడారై మహోత్సవం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. పట్టణ భక్తులతో పాటు సమీప గ్రామాల భక్తులు వేడుకల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. కూడారై మహోత్సవములో భాగంగా 108 గంగాళములలో పాయసాన్ని గోదారంగనాథుల స్వామికి నైవేద్యంగా ప్రసాదించారు. అనంతరం సంబంధిత నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా అందించారు. ఇందులో భాగంగా భక్తులు ఆలపించిన గోవింద నామస్మరణాలు భక్తులను విశేషంగా అలరారించాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వీరవల్లి శ్రీనివాస రాఘవాచార్యుల శిష్యులు నిర్మల్‌కు చెందిన ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ ప్రవచనాలు చేశారు. సోమవారం జరుగనున్న స్వామివారి కల్యాణోత్సవంతో ధనుర్మాస ఉత్సవాలు ముగియనున్నాయి.




108 గంగాళ పాత్రలలో గోదా రంగనాథులకు సమర్పించిన పాయస నైవేద్యం ←

కూడారైలో పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు →



andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.5 కనిష్ఠం 17.7
నిర్మల్ జిల్లా వార్తలు
8
ఆదివారం 12 జనవరి 2025



ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం



- జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ కోసం ఎదురుచూపులు
- ప్రచారం మొదలుపెట్టిన ఆశావహులు
- అధికారికంగా అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
- టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి బరిలోకి పీఆర్‌టీయూ నేత సాయన్న
- ఆసక్తికరంగా మారనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ

నిర్మల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ముందస్తు కోలాహలం మొదలైంది. ఇప్పటికే ఓటర్ల జాబితాతో పాటు ఇతర ప్రక్రియ అంతా పూర్తి కావడంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులంతా షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నారు. కాగా కొంతమంది టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న వారు ఇప్పటికే రంగంలోకి దిగి ప్రచారాన్ని మొదలుపెట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేసి ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధమవుతుండడం సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. కరీంనగర్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో మొత్తం నాలుగు ఉమ్మడి జిల్లాల టీచర్లు, గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా నిర్మల్‌కు చెందిన పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న తన టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేస్తూ ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అలాగే ఈసారి ఎస్‌టీయూ, యూటీఎఫ్ పీఆర్‌టీయూల నుంచి కూడా అభ్యర్థులు టీచర్ ఎమ్మెల్సీలుగా పోటీ చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. కాగా ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం కూడా మరింత రసవత్తరంగా జరిగే అవకాశాలు లేకపోలేదని చెబుతున్నారు. ఇప్పటికే ఓ విద్యాసంస్థ అధినేత తాను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నట్లు పెద్దఎత్తున ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఓటర్ నమోదు నుంచి మొదలుకొని భారీ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, బ్యానర్లతో ఆయన ఇప్పటికే బహిరంగ ప్రచారానికి కూడా స్వీకారం చుట్టారు. తాను కాంగ్రెస్ నుండి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నానని ఒకవేళ ఆ పార్టీ టికెట్ తనకు కేటాయించనట్లయితే కూడా పోటీ మాత్రం తప్పక చేస్తానంటూ ఆయన ప్రకటిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మరోసారి ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయంటున్నారు.

మొదలైన హడావిడి

గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలుగా పోటీ చేసే ఆశావాహులు తమకు మద్దతు కూడగట్టేందు కోసం పర్యటిస్తుండటంతో అప్పుడే ఈ ఎన్నికల హడావిడి మొదలైందంటున్నారు. విద్యారంగ సమస్యలు, పరిష్కారాలు, బాధ్యతల పేరిట పలువురు ఎమ్మెల్సీ అభ్యర్థులు సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూ పరోక్ష ప్రచారాన్ని ప్రారంభించడం చర్చకు తావిస్తోంది. ఓ విద్యాసంస్థ అధినేత అందరికన్నా ముందుగానే ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేసి టీచర్లు, గ్రాడ్యుయేట్లను ఆహ్వానించడమే కాకుండా భోజనాలు సైతం ఏర్పాటు చేశారు. కాగా ఓ డీఎస్పీ కూడా తన ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు ప్రచారం మొదలుపెట్టారు. ఇప్పటికే ఈయన నిర్మల్ పట్టణం నిండా ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేసి ముందస్తు ప్రచారానికి తెర లేపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ గిరిజన విద్యార్థి సంఘ నేతతో పాటు మరో ఇద్దరు కూడా ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. వీరు కూడా ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపడుతూ తాము పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్న సంకేతాలను చూపుతున్నారు. ఇలాంటి పరిణామాల కారణంగా ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం ఈసారి రసవత్తరంగా మారబోనుందంటున్నారు.

ఓ అడుగు ముందుకేసిన బీజేపీ

ఇదిలా ఉండగా గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించి రాజకీయంగా ఓ అడుగు ముందుకేసింది. బీజేపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఇటీవలే ప్రకటించింది. అలాగే టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొమురయ్య పేరును ఖరారు చేసింది. ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తమ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువ మంది ఆశావాహులు పోటీ చేసేందుకు సిద్ధమవుతుండడంతో ఆ పార్టీ చివరి వరకు తమ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉండకపోవచ్చంటున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఆ పార్టీ ప్రతిపాదించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి విషయంలో ప్రధాన ఉపాధ్యాయ సంఘం అభ్యర్థికి మద్దతు ప్రకటించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి మాత్రం ప్రస్తుతం గందరగోళంగా మారిందని అంటున్నారు. ఆ పార్టీ నుంచి ఇప్పటి వరకు పోటీ చేసే ఆశావాహుల పేర్లు కనీస స్థాయిలో కూడా చర్చకు రాక పోతుండడం ఆసక్తికరంగా మారుతుంది. ఆ పార్టీ తన ఉనికిని కాపాడుకునేందుకు నామమాత్రంగానైనా అభ్యర్థులను బరిలో దింపవచ్చన్న చర్చ కూడా జరుగుతోంది.

టీచర్ కొలువుకు రాజీనామా చేసి ఎమ్మెల్సీ బరిలోకి సాయన్న

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న తన టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధమవుతుండడం సర్వత్రా ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. గత 20 ఏళ్ల నుండి యాటకారి సాయన్న సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. బీసీ సంఘం నాయకుడిగా, ఉపాధ్యాయ సంఘ నేత గానే కాకుండా ఎన్‌సీసీ ఆఫీసర్‌గా కూడా ఆయన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అటు టీచర్లకు ఇటు గ్రాడ్యుయేట్లకు సుపరిచితుడు. గత ఎన్నికల సమయంలో కూడా ఆయన బీసీ సంఘాల తరఫున ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధమైనప్పటికీ అప్పటి రాజకీయ కారణాల వల్ల తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు. అయితే ఈసారి ఏకంగా ఆయన తన టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. బీసీ కుల సంఘాలు, సామాజిక సేవా సంస్థలతో పాటు పలు ఉపాధ్యాయ సంఘాలు కూడా తనకు మద్దతు ప్రకటించబోతున్నాయని ఆయన వెల్లడించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసమే తాను ఎమ్మెల్సీగా పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. స్థానికంగా బీసీ నేత గానే కాకుండా టీచర్ సంఘ నేతగా గుర్తింపు ఉండడం ఆయనకు కలిసొస్తుందంటున్నారు.



టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న యాటకారి సాయన్న

విజృంభిస్తున్న చలి

- అత్యల్పంగా పెంబి మండలంలో 12.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
- జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ఎల్లో అలర్ట్ జారీ

నిర్మల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో చలి విజృంభిస్తోంది. ఉదయం 10 గంటల వరకు సైతం వాతావరణం చల్లగా ఉండి చలిగాలులు వీస్తుండడంతో జనం ఇంట్లోంచి బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. రోజంతా చల్లని గాలులు వీస్తుండడంతో పాటు మధ్యాహ్నం మూడు, నాలుగు గంటల నుండి వాతావరణం చల్లగా మారుతుండడంతో చలి తీవ్రతను తట్టుకునేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో శనివారం పెంబి మండలంలో అత్యల్పంగా 12.5 డిగ్రీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 8 మండలాల్లో 15 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవడంతో ఆ మండలాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎముకలు కొరికే చలి ఉండడంతో పలువురు అనారోగ్యాల బారిన పడుతున్నారు. చలి నుండి ఉపశమనం పొందేందుకు జనం వెచ్చని దుస్తులను ధరించడంతో పాటు చలిమంటలను వేసుకుంటూ కనిపిస్తున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



నిర్మల్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రాంనగర్‌లో గల ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ, ముగ్గులు, మ్యూజికల్ చైర్ నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆటలు శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని, మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.లక్ష్మీ, కే.రాజన్న, ఎస్.గంగన్న, గంగామణి, గోదావరి, అనసూయ, సునంద, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం

అభివృద్ధికి కృషి చేయాలి



నిర్మల్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగుల, ఉపాధ్యాయుల, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించినట్లు అధ్యక్షులు ఎంసీ లింగన్న తెలిపారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ... మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

భైంసా రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేగాం గ్రామంలో శనివారం బాలుబాయి(46) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలుబాయి గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుతూ ఉండేది. రాత్రి భోజనం చేసి పడుకున్న తరువాత ఉదయాన్నే చూసేసరికి ఇంట్లో గల ఐరన్ రాడ్‌కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై మాలిక్ తెలిపారు. మృతురాలికి ఒక కూతురు ఉంది.

పురుగుల మందు తాగి మహిళ..

పెంబి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన తలారి దేవక్క(54) జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పెంబి పోలీస్ ఎస్‌హెచ్‌వో హన్మాండ్లు తెలిపిన వివరాల ప్రకారం... మందపల్లి గ్రామానికి చెందిన దేవక్కను భర్త రాజన్న తాగుడికి బానిసై తరుచుగా మద్యం కొరకు భార్యని డబ్బుల కోసం ఇబ్బంది పెట్టేవాడని, మద్యం మానేయాలని భార్య దేవక్క భర్తకు చెప్పినా వినకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది ఈ నెల 5వ తేదీన గుర్తు తెలియని పురుగుల మందు తాగి స్పృహ తప్పి ఇంట్లో పడిపోవడంతో వెంటనే నిర్మల్ దేవేందర్ రెడ్డి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థిని వేధించిన

ప్రైవేట్ కాలేజీ లెక్చరర్‌పై కేసు నమోదు

నిర్మల్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థినిని సెల్ ఫోన్ మెసేజెస్, ఫోన్ కాల్స్ ద్వారా వేధింపులకు గురిచేసిన ప్రైవేట్ కాలేజీ లెక్చరర్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. నిర్మల్‌లో ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో కూడా సదరు లెక్చరర్ విద్యార్థినిని ఇదే తరహా వేధించాడని ప్రస్తుతం ఆమె హైదరాబాద్ వెళ్లి చదువుకుంటుందని అయినప్పటికీ లెక్చరర్ మళ్లీ ఫోన్‌లో వేధిస్తున్నాడని తెలిపారు. బాధితురాలితో పాటు ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

తానూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన సాయన్న ధర్మన్న తల్లి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావుపాటిల్ శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈయన వెంట ఎంపీపీ చంద్రకాంత్, నాయకులు శంకర్‌చంద్ర, గోవిందరావుపటేల్, సురేష్ పటేల్, మాజీ ఎంపీటీసీ కోలూర్ శెట్టిబా పటేల్, సదాశివ పాటిల్, ఎల్వీ ఎంపీటీసీ బాబు, మారుతి, విఠల్, షేక్ సాజిద్, హనుమత్‌పాటిల్ ఉన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు : ఎస్పీ



పండ్ల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎస్పీ



డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మయూరి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, పాత బస్టాండ్‌లో ట్రాఫిక్ సమస్యల నియంత్రణ చర్యలను ఎస్పీ జానకి షర్మిల శనివారం రోజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసుశాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టచర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పాత బస్టాండ్‌లో ఓ మహిళా ఆటో డ్రైవర్‌ను ఎస్పీ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాజేష్ మీనా, టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో యువతలో స్నేహ సంబంధాలు మెరుగవుతాయి

ఖానాపూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : క్రీడా పోటీలతో యువతలో స్నేహ సంబంధాలు మెరుగవుతాయని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభిప్రాయపడ్డారు. శనివారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖానాపూర్ ప్రీమియర్ లీగ్- 3 (కేపీఎల్- 3) క్రికెట్ పోటీలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేటి ఉరుకులు పరుగుల జీవితంలో క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనే క్రీడాకారుల్లో శారీరక దారుఢ్యం సైతం మెరుగవుతుందని ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఆటల పోటీలలో గెలుపు, ఓటములు సహజమని, గెలిచిన జట్టు ఉప్పొంగి పోకుండా ఓడిన జట్టు కుంగిపోకుండా గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఖానాపూర్ ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను ఎస్పీ అభినందించారు. కేపీఎల్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న పది జట్లకు పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాజేష్ మీనా, సీఐ సైదారావు, ఎస్సై రాహుల్ గైక్వాడ్, న్యాయవాదులు తోట సుమిత్, మట్టేరి రాజశేఖర్, బీజేపీ నియోజకవర్గ నాయకులు అంకం మహేందర్, తదితరులున్నారు.



కేపీఎల్- 3 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల



పోలీసుల ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేస్తున్న దృశ్యం

ఖానాపూర్ వాసికి అరుదైన గౌరవం

వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం 2025 అందుకున్న చక్రపాణి నరసింహమూర్తి



వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం 2025ను అందుకుంటున్న చక్రపాణి నరసింహమూర్తి

ఖానాపూర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన చక్రపాణి నరసింహమూర్తికి అరుదైన గౌరవం దక్కింది. వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి రాష్ట్రాలలో వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో అందజేసే వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం 2025 పురస్కారానికి చక్రపాణి నరసింహమూర్తి ఎంపికయ్యారు. కాగా శనివారం హైదరాబాద్ త్యాగరాయ గానసభలో నరసింహమూర్తికి తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం 2025ను అందజేసింది. ఉన్నత విద్యను అభ్యసించి వైదిక వృత్తితో ఉంటూనే సాహిత్యంలో వచన పద్య రచనలతో పాటు జ్యోతిష్యశాస్త్రంలో అనేక విషయాలను తెలియజేసినందుకు గాను ఈ పురస్కారానికి తనను ఎంపిక చేసినట్లు చక్రపాణి నరసింహమూర్తి ఆంధ్రజ్యోతికి ఫోన్ ద్వారా తెలిపారు. తనకు అరుదైన ఈ గౌరవం దక్కడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఖానాపూర్ పట్టణంలో ప్రధాన ఆలయంగా ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన పూజారైన చక్రపాణి నరసింహమూర్తికి అరుదైన గౌరవం దక్కడం పట్ల ఖానాపూర్ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందిస్తున్నారు.

నిరాశ్రయ బాలురకు చేయూతనిస్తాం

భైంసా, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): తల్లి, తండ్రులను కోల్పోయి నిరాశ్రితులైన బాలురకు తమ అవాసంలో చేర్చుకొని వారికి అన్ని విధాలుగా చేయూతనిస్తామని భైంసా శ్రీ వివేకానంద నిరాశ్రిత బాలుర అవాస కేంద్ర కార్యదర్శి నారాయణ, నిర్వాహక ప్రముఖ్ లింగారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం నిర్మల్ డివిజన్ పరిధిలోని సోన్ మండలం పాక్‌పట్ల గ్రామానికి చెందిన సర్వాల చరణ్ అనే నిరాశ్రిత బాలుడిని అవాసంలో చేర్చుకున్న సందర్భంగా మాట్లాడారు. ఇప్పటికే అవాసంలో నిరాశ్రితులైన 29 మంది బాలురు అవాసం పొందుతున్నారని పేర్కొన్నారు. వారందరికి ఉచితంగా వసతి కల్పించడంతో పాటు అలన,పాలన , విద్యా బోధన సైతం తామే చూసుకుంటామని వివరించారు.

విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతుల ధర్నా, రాస్తారోకో

- గంట పాటు నిలిచిన రాకపోకలు

కుభీర్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : అప్రకటిత వ్యవసాయ విద్యుత్ కోతలను నిరసిస్తూ శనివారం మండల రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కుభీర్-భైంసా రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సంబంధిత శాఖ అధికారులు వచ్చి తమ సమస్య పరిష్కరించాలని దాదాపు గంట బైటాయించారు. సంబంధిత శాఖ ఏఈ ఆదిత్యపటేల్ అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. నాయకులు సొతం రవికుమార్, ఏశాల దత్తాత్రి, రైతులు అధికారుతో మాట్లాడారు. ప్రతి రోజు వేలాపాల లేకుండా వ్యవసాయ విద్యుత్ కోతలను నిర్వహిస్తున్నారని అన్నారు. తాము అధికారులకు లైన్‌మెన్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని పొంతన లేని సమాధానాలు చెపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలకు నీరు పెట్టేందుకు కూలీలకు రోజుకు రూ. 500 ఇస్తున్నామని, ఒక్కో రోజు రెండు మూడు గంటలే విద్యుత్ ఉండడంతో కూలీలు చెల్లించి ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. సంబంధిత అధికారులు స్థానికంగా ఉండకుండా సుదూర ప్రాంతాల నుండి రాకపోకలు చేస్తున్నారని, జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఏఈ ఆదిత్య పని తీరు బాగా లేదని కంజుమర్లకు జవాబుదారిగా పని చేయాల్సి ఉండగా దురుసుగా ప్రవరిస్తున్నారని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈ మాట్లాడుతూ మండలంలో రబి సాగు విస్తీర్ణం ప్రతి సంవత్సరం కంటే ఎక్కువ పెరగడం మూలంగా ఓవర్‌లోడ్‌తో దరచూ ట్రిప్ అవుతుందన్నారు. దీంతో కుభీర్ సబ్‌స్టేషన్ నుండే కాకుండా కుంటాల మండలం నుంచి పార్డి(బి)తో పాటు పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. మరో ఐదు రోజుల్లో మండలంలోని మాలేగాం గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి మండల రైతుల ఇబ్బందులను తీరుస్తామని హామి ఇచ్చారు. దీంతో రైతులు తమ ధర్నా, రాస్తారోకో విరమించుకున్నారు. స్థానిక ఎస్సై రవీందర్, నాయకులు కందూర్ శ్రీనివాస్, గణేష్, శ్రీనాథ్, గంగాధర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



కుభీర్-భైంసా రోడ్డుపై బైటాయించిన రైతులు